ప్రతిభ ఉంటేనే.. రాణిస్తారు

అంబర్‌పేట, సెప్టెంబర్ 30 : ప్రతిభ ఉంటేనే మార్కెట్‌లో రాణిస్తారని, తదనుగుణంగా అందరు స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. నల్లకుంటలోని రంజిత్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్,డియోజియో, ఓరియన్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయక్తాధ్వర్యంలో నిరుద్యోగ యువతకు కంప్యూటర్‌లో శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సోమవారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం చుదువుకున్న దానికి మార్కెట్లోకి వచ్చాక పరిస్థితులు వేరే విధంగా ఉంటాయన్నారు. సర్టిఫికెట్లు, మార్కులతో సంబంధం లేకుండా బయట స్థిరపడాలంటే అందుకు కావాల్సిన విజ్ఞానాన్ని సొంతం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారని, వారు చేసే పనులనే మళ్లీ మీరు చేయొద్దని, మంచి స్థానంలో స్థిరపడాలన్నారు. రంజిత్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ మంచి శిక్షణ ఇస్తున్నదని, దాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓరియన్ ఎడ్యుకేషనల్ సొసైటీ సీఈవో రజిబ్ సింఘా మాట్లాడుతూ ఆర్ఎస్‌టీకి తమవంతు సహకారం అందజేశామని, దాని ద్వారా మంచి శిక్షణ ఇస్తున్నారని కొనియాడారు. కార్యక్రమానికి ఆర్ఎస్‌టీ సీఈవో రంజిత్‌కౌర్ అధ్యక్షత వహించారు.

శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, రాజేష్, రంజిత్‌కౌర్ తదితరులు

బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయం

మాట్లాడుతున్న జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి తదితరులు

కాచిగూడ, సెప్టెంబర్ 30 : బీసీల ఆకాంక్షలను నెరవేర్చడంలో మోదీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి అన్నారు. వివిధ బీసీ ప్రతినిధులతో కులగణనపై సోమవారం కాచిగూడలో సమావేశమయ్యారు. అనంతరం దుంద్ర కుమారస్వామి మాట్లాడుతూ కులగణనపై బీజేపీ మంత్రులు, ఎంపీలకు దమ్ము, ధైర్యం ఉంటే ప్రధానిపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. దేశ ప్రధాని బీసీగా ఉండి బీసీలకే తీవ్ర అన్యాయం చేస్తున్నాడని, దేశ జనాభాలో 54 శాతం ఉన్న బీసీలకు అన్ని రంగాల్లో అన్యాయమే జరుగుతుందన్నారు. కేంద్రం బీసీల పట్ల వ్యతిరేక వైఖరి అవలంబిస్తుందని, త్వరలో జాతీయ స్థాయిలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జిల్లాల బీసీదళ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై కేవీ. కేశవులు విగ్రహం ప్రతిష్ఠించాలి

దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన నాటి పోరాట యోధుడు కేవీ. కేశవులు విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్ఠించాలని కోరుతూ తెలంగాన బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సోమవారం తెలంగాణ మేరు యువజన సంఘం అధ్యక్షుడు పొల్కం శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు . – కార్వాన్

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్,సిబ్బంది

కాచిగూడ,సెప్టెంబర్ 30: ట్రాఫిక్ నిబంధనలను పాటించి, వాహనదారులు క్షేమంగా ఇంటికి చేరుకోవాలని కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. సోమవారం కాచిగూడలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, హెల్మెట్ వాడకం, డ్రైవింగ్ లైసెన్స్, త్రిబుల్ రైడింగ్‌లపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ రోడ్లపై వాహనాలు నడిపే యువత ఓవర్ స్పీడ్, ఓవర్‌టేక్, రాంగ్ రూట్‌లో వెళ్లడం సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసే వారు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. సకాలంలో పెండింగ్ చాలన్లు కట్టి ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు.వాహనదారులు కుటుంబ సభ్యులను దృష్టిలో పెట్టుకొని వాహనాలను నడపాలని విజ్ఞప్తి చేశారు.

ఉచిత వైద్య శిబిరం : బీజేపీ నిర్వహిస్తున్న సేవా పక్ష్ కార్యక్రమంలో భాగంగా గన్‌ఫౌండ్రి డివిజన్‌లో కార్పొరేటర్ సురేఖా ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రఘునందన్ యాదవ్, సురేష్ గౌడ్, సురేందర్,నరహరి, క్రిష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు. – కార్వాన్

ఒరిగిన విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు

కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ బాపూఘాట్ వద్ద వీధి దీపాలకు సంబంధించిన విద్యుత్ స్తంభం గాలిదుమారం కారణంగా పూర్తిగా వంగిపోయింది. దీంతో సోమవారం ఉదయం రోడ్డుపై వెళ్లే ప్రజలకు చాలా ఇబ్బందులు తలెత్తాయి.స్తానికులు ఫిర్యాదులు చేయడంతో జీహెచ్ఎంసీ వీధి దీపాల విభాగం అధికారులు స్పందించి స్తంభాన్ని మరమ్మతులు చేశారు. – మెహిదీపట్నం సెప్టెంబర్ 30

దుర్గా నగర్‌లో చెట్ల కొమ్మలు తొలగింపు

అంబర్ పేట డివిజన్ దుర్గానగర్‌లో స్థానికుల ఫిర్యాదు మేరకు సోమవారం స్థానిక కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ బస్తీలో ప్రమాదకరంగా మారి రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను జీహెచ్ఎంసీ హార్టికల్చర్ సిబ్బంది చే తొలగింపజేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. – అంబర్‌పేట

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలుచేయాలి

బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న దానకర్ణాచారి,చెన్నయ్య,శ్రీనివాస్‌గౌడ్, తదితరులు

కాచిగూడ,సెప్టెంబర్ 30: కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన బీసీ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని ఓబీసీ ఉద్యోగుల సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు వి.దానకర్ణాచారి డిమాండ్ చేశారు. బీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని దానకర్ణాచారి ఆధ్వర్యంలో బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణనకు జీఓను జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టులో స్థానిక సంస్థల రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతం వరకు పెంచుతామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చాడని, వెంటనే అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో చెన్నయ్య, శ్రీనివాస్‌గౌడ్, రామరాజుయాదవ్, రవికుమార్ ముదిరాజ్, యాదయ్యశ్రీకాంత్, శ్రీశైలం,సురేందర్,రమేశ్, రవికుమార్,ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం

అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఆధ్వర్యంలో నూతన సభ్యులుగా 620 మందికి సభ్యత్వం ఇచ్చారు. ఈ సందర్భంగా అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో నూతన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సేవా సమితి ముఖ్య సలహాదారు కె.దుర్గాప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ అంబర్‌పేట దేవస్థాన సేవా సమితికి నగరంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, 70 ఏండ్లుగా సమితి కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైర్మన్ పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, ఫైనాన్స్ కమిటీ కన్వీనర్ పి.గిరిధర్‌గౌడ్, బొడ్రాయి పునర్నిర్మాణ కమిటీ కన్వీనర్ సి.శ్రీనివాస్‌ముదిరాజ్, వైస్ చైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్ గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి దోమకొండ కిశోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్‌గౌడ్, కె.రాఘవేందర్‌రెడ్డి, మోర పాండు, ఎడెల్లి అజయ్‌కుమార్, కోటం అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. –అంబర్‌పేట

శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

తెలుగు యూనివర్సిటీ, సెప్టెంబర్ 30: నాంపల్లి బజార్ ఘాట్ చౌరస్తాలో కొలువుదీరిన బంగారు ముత్యాలమ్మ దేవాలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను 3 నుంచి 12 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మణ్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పది రోజుల పాటు ప్రత్యేక అలంకరణలతో పాటు విశేష అభిషేకార్చనలతో వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. అమ్మవారిని 3న బాలత్రిపురసుందరీ దేవి , 4న మహాలక్ష్మీ దేవి , 5న గాయిత్రీదేవి , 6న అన్నపూర్ణాదేవి , 7న లలితాదేవి అలంకరణ, 8న మంగళగౌరీ దేవి , 9న సరస్వతీ దేవి , 10న దుర్గాదేవి , 11న రాజరాజేశ్వరీ దేవి , 12న మహిషాసురమర్థిని అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని వెల్లడించారు.

జంతుబలిని నిషేధించాలి

బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్‌రావు

బొగ్గులకుంటలోని దేవాదాయ శాఖ ఆవరణలో విలేకరులతో మాట్లాడుతున్న భజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్‌రావు తదితరులు

సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 30: గోస్వామి మఠం ఆవరణలోని రెండు వేల చదరపు గజాల ఆక్రమణతో పాటు అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న బాలకృష్ణపై చర్యలు తీసుకోవాలని బజరంగ్‌సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఆర్ లక్ష్మణ్‌రావు ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు సోమవారం బొగ్గులకుంటలోని దేవాదాయ శాఖ కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ జ్యోతికురాకుల,అసిస్టెంట్ కమిషనర్ బాలాజీలకి ఆయన ఫిర్యాదు చేశారు. అనంతరం శాఖ ఆవరణలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ జంతువులు,పక్షుల బలి నిషేధ చట్టం 1950ని ఉల్లంఘిస్తూ గోస్వామి మఠంలో బాలకృష్ణ మేకలను వధించడం వంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నాడని అన్నారు.ఈ విషయమై షాహినాయత్ గంజ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు.

వర్గీకరణపై వ్యతిరేకంగా ఉద్యమం

అభివాదం చేస్తున్న దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్

రవీంద్రభారతి: ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ –క్రీమీ లేయర్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నిర్వహిస్తామని ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్,దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ హెచ్చరించారు. సుప్రీంకోర్టు తీర్పుపై దళితులను చైతన్యవంతం చేసి నవంబర్‌లో భారీ స్థాయిలో బహిరంగ సభను నిర్వహిస్తామన్నారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర మంత్రి ఉత్తమ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమిటీని వెంటనే రద్దు చేయాలన్నారు. ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రూ.2లక్షల కోట్లు దుర్వినియోగం జరిగాయన్నారు. ఎస్సీ రిజర్వేషన్లు 15 శాతం నుంచి 30 శాతం పెంచాలన్నారు. ఎస్టీ రిజర్వేషన్లు 7 శాతం నుంచి 15 శాతం పెంచాలన్నారు. ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ ల ఆర్థిక, సామాజిక,ఉపాధి, అభివృద్ధిపై కమిటీలు వేసి విచారణ జరిపించాలన్నారు. ఈ సదస్సులో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు డా.వి. ఎల్‌రాజు, రాష్ట్ర అధ్యక్షుడు ఏఎన్‌రావు , పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్ తకాని, ఏపీ ప్రధాన కార్యదర్శి షేక్ జానీ, ఎస్సీ,ఎస్టీ అడ్వకేట్స్ ఫోరం నాయకుడు రాజలింగం, పార్టీ నాయకులు చాందా ఫాషా, రాగి రాజేష్ ముదిరాజ్ , బీరం సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవ సమితి కార్యాలయం ప్రారంభం

దసరా ఉత్సవాల నిర్వహణలో లంగర్‌హౌస్‌కు ఎంతో ప్రత్యేకత ఉందని,దీనిని ఇలాగే కొనసాగించడానికి శాయశక్తులా కృషి చేస్తానని దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు బోగి బాల్‌రాజ్ అన్నారు.సోమవారం లంగర్‌హౌస్ సంగం సమీపంలో దసరా ఉత్సవ సమితి నూతన కార్యాలయాన్ని అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శి గౌతమ్ అనిల్,కోశాధికారి పి.శ్రీనివాస్‌లతో కలిసి ప్రారంభించారు. – మెహిదీపట్నం

జైపూర్ రైలు ఢీకొని జీహెచ్ఎంసీ స్వీపర్ మృతి

కాచిగూడ,సెప్టెంబర్ 30: జైపూర్ రైలు ఢీకొని జీహెచ్ఎంసీ స్వీపర్ మృతి చెందింది.హెడ్‌కానిస్టేబుల్ చిమ్నానాయక్ తెలిపిన వివరాల ప్రకారం కందికల్‌గేట్‌కు చెందిన పాతిమాబేగం(50) జీహెచ్ఎంసీ స్వీపర్.

సోమవారం ఉప్పుగూడ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం 1 నుంచి 2వ ప్లాట్‌ఫారానికి వెళ్లడానికి పట్టాలు దాటుతుండగా జైపూర్ రైలు ఢీకొనడంతో పాతిమాబేగం అక్కడికక్కడే మృతి చెందింది.సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

ఏపీ సంపర్క్ క్రాంతి రైల్లో దొంగతనం

కాచిగూడ, సెప్టెంబర్ 30: ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైల్లో ప్రయాణికురాలి బంగారు ఆభరణాలు,నగదు, సెల్‌ఫోనులు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం నాగపూర్‌కు చెందిన డాక్టర్ రాఖి పౌనికర్ ప్రభుత్వ డాక్టర్. ఏపీ సంపర్క్ క్రాంతి రైల్లో కాచిగూడకు వస్తుండగా మార్గమధ్య బ్యాగు చూసుకునేసరికి అందులో ఉండాల్సిన 6 గ్రాముల బంగారు ఆభరణాలు,రూ.5 వేలు, 3 సెల్‌ఫోన్లు ,ఆధార్‌కార్డులు, ఏటీఎం కార్డులను దొంగిలించారు. సోమవారం రాత్రి కాచిగూడ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసింది.కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం నాగపూర్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ సుబ్బారావు తెలిపారు.

6 నుంచి 10వరకు రామాయణ్ మేళా

రామాయణ్ మేళా పోస్టర్ ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

తెలుగు యూనివర్సిటీ, సెప్టెంబర్ 30: రాజస్థానీ ప్రగతి సమాజ్ ఎకనామిక్ కమిటీ, ఎగ్జిబిషన్ సొసైటీ సంయుక్తాధ్వర్యంలో అక్టోబర్ 6 నుంచి 10వరకు నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించనున్న 52వ రామాయణ్ మేళా పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా దాండియా నిర్వహిస్తున్నట్లు మేళా కన్వీనర్ గోవింద్ రాఠీ తెలిపారు. బాంబేలోని గుంజ్ గుజరాత్‌కు చెందిన కిశోర్ రాథోడ్, పూరీ బృందం దాండియా ప్రేమికులను అలరించనున్నారన్నారు. దాండియా ప్రాంగణానికి డోనర్‌పాసులు, టికెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. దేశంలో పేరొందిన వంటకాల స్టాల్స్ ఉన్నాయన్నారు. వాహనపార్కింగ్ ఉచితం తెలిపారు. ఎగ్జిబిషన్ సొసైటీ సభ్యులు డి. సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ చారిత్రక కార్యక్రమంగా దాండియా నిలుస్తుందని కులమతాలకు అతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమన్వయకర్త నందగోపాల్ భట్టాడ్ పాల్గొన్నారు.

వృద్ధుడు మృతి

కాచిగూడ,సెప్టెంబర్ 30: అనారోగ్యంతో రైల్వేస్టేషన్‌లో వృద్ధుడు మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని వృద్ధు డు(60) శివరాంపల్లి రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫారం చివర్లో కొన్ని రోజులుగా అనారోగ్యంగా ఉంటూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసును కాచిగూడ రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



పదవీ విరమణ చేసిన మల్లేపల్లి ఐటీఐ ప్రిన్సిపాల్ పుప్పాల జ్యోతిరాణి,డాక్టర్ యశ్వంత్ దంపతులను సన్మానిస్తున్న మల్లేపల్లి ఐటీఐ శిక్షణాధికారులు,సహాయ శిక్షణాధికారులు

జ్యోతిరాణి సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి

సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 30: తెలంగాణ ఉపాధి శిక్షణ శాఖలోని శిక్షణ విభాగంలో తొలి మహిళా అసిస్టెంట్ డైరెక్టర్‌గా విధి నిర్వాహణలో ఉత్తమ సేవలందించి ఐటీఐ అభ్యున్నతికి పాటు పడటం అభినందనీయమని శాఖ డిప్యూటీ డైరెక్టర్ ప్యారం నర్సయ్య పేర్కొన్నారు.ఈ మేరకు సోమవారం రెడ్‌హిల్స్‌లోని ప్యాప్సీ ఆడిటోరియంలో మల్లేపల్లి ఐటీఐ ప్రిన్సిపాల్ పుప్పాల జ్యోతిరాణి పదవీ విరమణ కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసి నర్సాపూర్ మాజీ సీహెచ్ మదన్‌రెడ్డి, ఐఎంసీ ఛైర్మన్ కుమార్,మాజీ ప్రిన్సిపల్ కట్టెల సుభాష్,తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షుడు ఎంబీ క్రిష్ణాయాదవ్‌లతో కలిసి శాలువా మెమోంటోలతో సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి బాటలో నడుస్తూ శాఖలో తొలి మహిళా అసిస్టెంట్ డైరెక్టర్‌గా విధులు నిర్వర్తించి శాఖకు ఎంతో సేవలు చేసిన పు ప్పాల జ్యోతి రాణి పేరు చిరకాలం గుర్తుండి పోతుందన్నారు. డిప్యూటి డైరెక్టర్ ప్యారం నర్సయ్య మాట్లాడుతూ అసి స్టెంట్ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది మల్లేపల్లి ఐటీఐ ప్రిన్సిపల్‌గా జ్యోతిరాణి ఐటిఐ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ఏవో చంద్రశేఖర్,సుహాసిని,మల్లేపల్లి ఐటీఐ శిక్షణాధికారులు స్వప్న, మల్లేష్, కిష్టయ్య, బాలమణి, ఏటీవో సత్యనారా యణ, పాషా, శివ నాయక్, సుదర్శన్, జ్యోతి, మీనా,శ్రీదేవి,శ్రీనివాస్,బాలరాజు, పార్వతి,నాగరాజు,సిబ్బంది సందీప్,ఖలీల్ పాషాలు శాలువాలతో సన్మానించారు.

ఆన్‌లైన్‌లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డు

జూబ్లీహిల్స్: వయోవృద్ధులు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డును ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకుగానూ ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన వెబ్‌సైట్‌ను సందర్శించాల్సి ఉంటుంది. ఈ వెబ్‌సైట్‌లో 70 ఏండ్లు పైబడిన సీనియర్ సిటిజన్స్ స్వీయ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా https//abdm.gov.in/ వెబ్‌సైట్‌లో ఆధార్ కార్డు, రేషన్ కార్డు పీఎంజేఏవై కియోస్క్‌లో ధ్రువీకరించాల్సి ఉంటుంది. దీంతోపాటు కుటుంబ వివరాలు.. ఇతర పత్రాలుంటే వాటిని కూడా పొందుపరచాల్సి ఉంటుంది. ధ్రువీకరణ ప్రక్రియ పూర్తిచేస్తే ఏబీ–పీఎంజేఏవై గుర్తింపు కలిగిన (ఐడీ) కార్డు వెంటనే జారీ అవుతుంది. ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన కవరేజి కింద ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలకు అర్హత పొందుతారు.

3నుంచి నేషనల్ ఫ్లోర్ కర్లింగ్ చాంపియన్ షిప్ పోటీలు

హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 30: 3వ నేషనల్ ఫ్లోర్ కర్లింగ్ చాంపియన్ షిప్–2024 పోటీలు అక్టోబర్ 3 నుంచి 5 వరకు పుదుచ్చేరిలోని రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభం అవుతున్నాయని కర్లింగ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్య క్షుడు డాక్టర్ రొయ్యూరు సురేశ్, ప్రధాన కార్యదర్శి వసంత మాధురి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది క్రీడాకారులు ఎంపికైనట్లు తెలిపారు. బిఎం.పవన్‌కుమా ర్, ఎం.నాగ అక్షయ, పద్మజ, ఎం.ల క్ష్మి, చైతన్య, జి.కృష్ణమూర్తి, ఆర్.ప్రత్యూష, వసంత మాధురి చాంపియన్‌షిప్ పోటీలో పాల్గొంటారన్నారు.

సినారె స్ఫూర్తితో..

తెలుగు భాషా సాహిత్యాలపై వైపు సినారె స్ఫూర్తితో వచ్చానని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ జి. చెన్నకేశవరెడ్డి అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరిణతవాణి ప్రసంగాల పరంపరలో భాగంగా సోమవారం కేశవరెడ్డి తన జీవితం, సాహిత్యంపై ప్రసంగించారు. పరిషత్ అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి. చెన్నయ్య, కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ ఏ.సిల్మానాయక్ పాల్గొని కేశవరెడ్డి సాహిత్య కృషిని కొనియాడారు. – తెలుగు యూనివర్సిటీ, సెప్టెంబర్ 30

సిబ్బందికి అభినందనలు

ఇటీవల 68వ హెచ్‌డీఎస్‌జీఎఫ్ ఇంటర్ అంబర్‌పేట,హిమాయత్‌నగర్ మండల పరిధిలోని స్కూల్ విద్యార్థులకు కబడ్డీ,ఖోఖో టోర్నమెంట్ పోటీలను కాచిగూడ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించినట్లు హిమాయత్‌నగర్ జోన్ డిప్యూటీ ఈఓ ఎం.విజయలక్ష్మి తెలిపారు. హిమాయత్‌నగర్ మండల పరిధిలోని 13 స్కూల్స్ సిబ్బంది పోటీలను విజయవంతం చేసినందుకు సోమవారం డిప్యూటీ ఈఓ ఆధ్వర్యంలో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఇందులో ప్రతిభ కనబర్చిన కాచిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్‌మాస్టర్ కె.విజయలక్ష్మికి డిప్యూటీ ఈఓ విజయలక్ష్మి అభినందనలు తెలుపుతూ మెమోంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో సుమన్,కాచిగూడ జీబీహెచ్ఎస్ పీఈటీ వి.లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు. – కాచిగూడ

In the Court of Hon'ble Principal District Judge, Kurnool
IA 886/2024 in O.S.120/2015
Y.S.Eswaraiah and Others
... Petitioners / Plaintiffs
Versus
Shaik Jameeruddin (Died)
Rep. by his LRS. Respondent No.6 and Others .. Respondents / Dependents
Notice to Respondent No.6 in IA 886/2024
To, R6
Ursapa W/o Late Shaik Jameeruddin Muslim, House wife, R/o H.No. 10-3-619/1/1, R.T. Vijayanagar Colony, Hyderabad.
పై నంబరు గల పిటిషన్‌లో రెస్పాండెంట్ నెం.6 అయిన మిమ్మల్ని 1వ రెస్పాండెంట్ లీగల్ హెయిర్‌గా పై పిటిషన్‌లో చేర్చమని కోరుతూ అర్జీదార్లు/వాదులు అర్జీ దాఖలు చేసినారు. మీకు ఆక్షేపణ ఉన్నయెడల 17-10-2024 వ తేదీన వగలు 10-00 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.
కోర్టువారి ఉత్తర్వుల మేరకు
SRI A. RAMA SUBBA REDDY
SRI A. PRABHAKARA REDDY
Advocates, H.No.40-802/4, Nehru Nagar, Kurnool - 518004.
Cell:9849036050, 9440072513

In the Court of Hon'ble Principal District Judge, Kurnool
IA 887/2024 in O.S.120/2015
Y.S.Eswaraiah and Others
... Petitioners / Plaintiffs
Versus
Shaik Jameeruddin (Died)
Rep. by his LRS. Respondent No.6 and Others .. Respondents / Dependents
Notice to